
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శనివారం 5 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



# మాట నిలుపుకున్న సర్కార్

- యాదాద్రి నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత
- ఆనందంతో భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే బిఎల్ఆర్






# సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలి

దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టం

నిరుపేదలందరికి పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతకుమారితో కలసి జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్



# ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెంచర్



- ప్లాట్లు వేసి హద్దురాళ్లు ఏర్పాటు
- సబ్ కలెక్టర్ ఆదేశాలతో హద్దరాళ్లు తొలగించిన పంచాయతీ సిబ్బంది

దామరచర్ల, ఏప్రిల్ 04,( ప్రజాజ్యోతి ): నాలుగు ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేసిన రియల్ బాబులు .... పక్కనున్న ఏడెకరాల ప్రభుత్వ భూమిని కలుపుకొని దర్జాగా వెంచర్ వేశారు. ఎలాంటి అనుమతులు లేకుండానే.. ఎంచక్కా ప్లాట్లుగా విభజించి హద్దురాళ్లు ఏర్పాటు చేసి బేరం పెట్టారు.... కొంతకాలంగా ఈ తతంగం జరుగుతున్నా... సంబంధిత అధికారులు ఎవరూ ఆ వైపు కన్నెత్తి చూడకపోవటం పై పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి... ఈ అక్రమ తంతుపై సబ్ కలెక్టర్ కు సమాచారం అందడంతో... హద్దురాళ్ళు తొలగించాలి అంటూ ఆదేశాలు ఇవ్వడం తో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి కత్తి వాసుదేవ రెడ్డిఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది హద్దురాలనుతొలగించిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన దామరచర్ల గ్రామపంచా యతీ పరిధిలోని వీరభద్రపురం శివారులో జరిగింది.వివరాల్లోకెలితే...

# కులవృత్తులను నిర్వీర్యం చేస్తున్న “కాంగ్రెస్ ప్రభుత్వం”

- ‘చేనేత’ ఉసురు తీయొద్దు
- మత్స్యకారులకు అందించాల్సిన చాప పిల్లలు ఏవి?
- గీత కార్మికులకు ప్రమాద బీమా ఉసేలేదు?
- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో వెంటనే అమలు చెయ్యాలి
- మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్
- పోచంపల్లిలో చేనేత మగ్గాలను సందర్శించిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్
-రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్



# యాదవ సంఘం నూతన భవనం ప్రారంభించిన గుత్త సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే బాలు నాయక్..

- దేవరకొండ పట్టణంలో బంగారు గండి మైసమ్మ విగ్రహం ప్రతిష్టాపన...
- యాదవుల బలోపేతానికి కృషి చేస్తా...
- యాదవుల సదరం పండుగ,, శ్రీకృష్ణుని దేవాలయాన్ని ఏర్పాటు చేస్తా...
- దేవరకొండ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ యాదవ్..



దేవరకొండ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి )దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అఖిల భారత యాదవ సంఘం నూతన భవనాన్ని యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు నలగాసు విజయ్ కుమార్ యాదవ్ అధ్యక్షతన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి

## ఈనెల 12 న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి**



**పెన్ పహాడ్ మండలం ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** ఈనెల 12వ తేదీన అనంతగిరి మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, గీతా పరివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తోట్ల ప్రభాకర్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఖమ్మం పాటి రాముతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ, దేశం మొత్తంలో అత్యంత దయనీయ స్థితి లో జీవించేది ఉపాధి కూలీలు మాత్రమేనని, వారికి జీవిత భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చీమ కుట్టినట్టయినా లేదని ఇటీవల కాలంలో కేవలం ?7 రూపాయల కూలి పెంచి ఉపాధి కూలీలను అవమానపరిచారని వారు అన్నారు. పార్లమెంటు సభ్యుల మాజీ పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలను వేలాది రూపాయలుగా పెంచి లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతం రూపంలో ఇతర అలవెన్స్ రూపంలో అందుకుం టున్నారని కానీ ఉపాధి కూలీలకు మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారని, ఉపాధి కూలీలు పని చేసే చోట అన్ని రకాలు సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి సౌకర్యాలు లేకుండా పని చేయిస్తున్నారని ఇంటి వద్ద నుంచి పని ప్రదేశానికి ప్రయాణం ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారికి అవసరమైన పనిముట్లు నీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులు మరియు ఉపాధి కూలీలు అనుభవిస్తున్న ఈతి బాధలను మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందించనున్నట్లు వారు తెలిపారు. మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతారని ఆయన తెలియజేశారు

## ప్రభుత్వం పేదలకు మెరుగైన ఉచిత విద్య, వైద్యం కల్పించాలి

**- బిబిసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం నేతలు**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 04,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం పేదలకు మెరుగైన వైద్య సదుపా యాలు, ఉత్తమ విద్యా అవకాశాలు పూర్తిగా ఉచితంగా అందించాల్సిన అవసరం ఉందని బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ లు అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,ఉద్యోగులు, ఉపాధ్యాయులు, వ్యాపార వేత్తలు చెల్లించే పన్నుల తోనే ప్రభుత్వానికి ఆదాయం వస్తోంది. కాబట్టి పేదల సంక్షేమానికి విద్య, వైద్యంపై పూర్తిగాప్రభుత్వం భాద్యత వహించాలన్నారు ప్రభుత్వం ఉద్యోగుల నుంచి పన్నులు వసూలు చేస్తున్న నేపథ్యంలో, వారు కొనుగోలు చేసేవస్తువులపై పన్ను మినహాయింపును ఇవ్వాలని డిమాండ్చేశారు. సంక్షేమ పథకాల కంటే పాఠశాల లు, కళాశాలలు, హాస్పిటల్‌లు అందరికీ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డబ్బులు లేవన్న కారణంతో చదువులనో, వైద్యం వదిలేసే పరిస్థితి ఉండకూడదు. ఆరోగ్యవంతులైన విద్యావంతులు ఉన్న సమాజం మాత్రమే అభివృద్ధి సాధించగలదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘా ల నాయకులు పున్న రాములు, నిగడాల లింగయ్య, తిరందాస్ వేణుగోపాల్, పిల్లలవ ఎర్రి రవికుమార్, మిర్యాల వినోద్, చిలుకూరు నరేష్, గుండా హనుమంతరావు, వలిగొండ నరసింహ, గంజి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ హైస్కూల్ లో ఘనంగా టాలెంటోత్సవ్

**- వివిధ ప్రదర్శనలతో అలరించిన విద్యార్థులు**






**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను,సృజనాత్మకతను వెలికి తీసి వారిని మరింత ప్రోత్సహించేందుకే సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను నిర్వహించినట్లు సిటీ విద్యాసంస్థల చైర్మన్ ఆర్.ప్రకాష్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎంజీ రోడ్డులో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలోని సిటీ హైస్కూల్ లో టాలెంటోత్సవ్ ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుంచే స్వీయ క్రమ శిక్షణ కలిగి ఉంటే ఏ రంగంలోనైనా రాణించవచ్చని అన్నారు. విద్యార్థుల వినూత్న ఆలోచనలను ప్రోత్సహిస్తూ,శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా తమ పాఠశాలలో వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు తమ ప్రతిభను చాటేందుకు టాలెంటోత్సవ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ వేడుకలలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మురళీధర్,సిటీ ఎలైట్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.కిరణ్ కుమార్,న్యూ విజన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ సుకృతా రెడ్డి,ఉపాధ్యాయులుసిబ్బంది,విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి ఆలయానికి వెండి కిరీటాలు యజ్ఞోపవీతం బహుకరణ





**సూర్యాపేట రూరల్,ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీ పరిధిలోని పిల్లలవ ఎర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం నందు శుక్రవారం సూర్యాపేటకు చెందిన ఉపేంద్ర భాస్కర్ సౌజన్య నీలిమ దంపతులు 30,000 వేల వ్యయంతో శ్రీ గోదా దేవి శ్రీ కృష్ణ స్వామి వార్లకు వెండి కిరీటాలు మరియు వెండి యజ్ఞోపవీతవ ఖను శుక్రవారం ఆలయంలో అర్చకులు ఛైర్మెన్ సమక్షంలో అందజేశారు. తదుపరి ఉత్స వ మూర్తులకు అలంకరించారు. అర్చకులు ముడుంభై రఘువరన్ ఆచార్యులు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం కావటం ఎంతో విశేషం అన్నా ఓరు. చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాశస్త్యం సూర్యాపేట చుట్టుపక్కలే కాకుం డా సదూర ప్రాంతాలకు తెలియటంతో పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి ఆలయానికి భక్తుల రాక పెరిగింది అన్నారు. కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా స్వామి వారు ఇక్కడ ఉత్తర ముఖంగా కొలువుదిరి భక్తుల ఇది బాధలను తీరుస్తున్నారన్నా రు. దేవాలయ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ భక్తులు పాల్గొన్నారు.

# ఎస్ ఎల్ కె టాలెంట్ హై స్కూల్లో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ నగర్ లో గల ఎస్ఎల్ కె టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లగిశెట్టి త్యాగరాజు,ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. ఈ వేడుకలలో భాగంగా చిన్నారుల వేషధారణలు,నృత్యాలు అలరించాయి. ముఖ్య అతిథులుగా ఆర్ కెఎల్ కె కాలేజీ చైర్మన్ అంగిరేకుల నాగార్జున,ఎస్ఎల్ కె చైర్మన్ సుంకరి నగేష్,ప్రత్యేక అతిథులుగా మాజీ వార్డు కౌన్సిలర్ సుంకరి రమేష్ అరుణ,న్యూసిటీ సెంట్రల్ స్కూల్ కరెస్పాండెంట్ ఆర్.శ్రీనివాస్ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది, విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ మెగా జాబ్ మేళా పై తిమ్మాపురం లో అవగాహన సదస్సు

**దామరచర్ల,ఏప్రిల్ 04, ( ప్రజా జ్యోతి ):** నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఎస్ పి శరత్ చంద్ర పవార్ ఆధ్వర్యంలో నిరుద్యోగుల కొరకు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలంటూ శుక్రవారం మండలంలోని తిమ్మాపురంలో ఏ ఎస్ ఐ నాగిరెడ్డి, కానిస్టేబుల్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 5వ తారీఖున జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్ లో నిర్వహించే మెగా జాబ్ మేళాలో పేరు మూసిన కంపెనీలు ఉద్యోగాల కల్పన కోసం ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. పదవ తరగతి నుండి పీజీ వరకు వివిధ అర్హతలు కలిగిన నిరుద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించి వారి అర్హతలు నైపుణ్యం మేరకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోట ఈశ్వర్, యువజన కాంగ్రెస్ నాయకుడు కిషన్, మాజీ సర్పంచ్ రమేష్, లీమా, రాజా,పాండు, సైదా,కోట కృష్ణ,మోహన్ యాదవ్ నరేష్,కిరణ్,సతీష్, రాంబాబు,స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమిని ఆక్రమించి వెంచర్

- ప్లాట్లు వేసి హద్దురాళ్లు ఏర్పాటు
- సబ్ కలెక్టర్ ఆదేశాలతో హద్దురాళ్లు తొలగించిన పంచాయతీ సిబ్బంది







**దామరచర్ల, ఏప్రిల్ 04,( ప్రజాజ్యోతి ):** నాలుగు ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేసిన రియల్ బాబులు .... పక్కనున్న ఏడెకరాల ప్రభుత్వ భూమిని కలుపుకొని దర్జాగా వెంచర్ వేశారు. ఎలాంటి అనుమతులు లేకుండానే.. ఎంచక్కా ఫ్లాట్లుగా విభజించి హద్దురాళ్లు ఏర్పాటు చేసి బేరం పెట్టారు.... కొంతకాలంగా ఈ తతంగం జరుగుతున్నా... సంబంధిత అధికారులు ఎవరూ ఆ వైపు కన్నెత్తి చూడకపోవటం పై పలు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి... ఈ అక్రమ తంతుపై సబ్ కలెక్టర్ కు సమాచారం అందడంతో... హద్దురాళ్ళు తొలగించాలి అంటూ ఆదేశాలు ఇవ్వడం తో శుక్రవారం పంచాయతీ కార్యదర్శి కత్తి వాసుదేవ రెడ్డిఆధ్వర్యంలో గ్రామపంచాయతీ సిబ్బంది హద్దురాలనుతొలగించిన సంఘటన శుక్రవారం మండల కేంద్రమైన దామరచర్ల గ్రామపంచా యతీ పరిధిలోని వీరభద్రపురం శివారులో జరిగింది.వివరాల్లోకెలితే... గ్రామం లోని సర్వే నెంబర్ 735 లో కొందరు రియల్ ఎస్టేట్ బడాబాబులు నాలుగు ఎకరాల పట్టా భూమిని కొనుగోలు చేసినట్లు సమాచారం. పనిలో పనిగా పక్కనే ఉన్న ఏడెకరాల ప్రభుత్వ (అసైన్డ్ )భూమి పై కన్నేసిన రియల్ బాబులు గతం లో కొందరు అధికారులను మచ్చిక చేసుకుని, రాజకీయ అండదండలతో దర్జాగా కబ్జా చేసినట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అప్పట్లోనే ఈ అక్రమ వ్యవహారం పై ఉన్నతాధికారులకు పిర్యాదు లు అందడం తో అది ప్రభుత్వ భూమిగా గుర్తించి. స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. తిరిగి దశాబ్ద కాలం తర్వాత కొద్ది రోజులుగా అదే భూముల్లో రియల్ బాబులు వాహనాలతో చదును చేస్తూ, ప్లాట్లుగా ముగ్గులు వేసి హద్దురాళ్ళ ను ఏర్పాటు చేసి, అమ్మకా నికి పెట్టినట్లు సమాచారం. కొన్ని నెలలుగా ఈ తంతు నడుస్తున్నప్పటికీ స్థానిక అధికారుల దృష్టికి కొందరు తీసుకుపోయినా, ఇటు రెవెన్యూ కానీ,అటు గ్రామపంచాయతీ అధికారులు కానీ స్పందించలేదనిఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారం లో బాగానే చేతులు మారినట్లు ప్రజల నుండి ఆరోపణలూ వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కొందరు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకుపోవటంతో విచారణ చేపట్టిన ఆయన హద్దురాలను తొలగించాలం టూ సిబ్బందిని ఆదేశించినట్లు సమాచారం. దీంతో పంచాయతీ కార్యదర్శి సిబ్బందితో వెంచర్ లో ఏర్పాటుచేసిన హద్దురాళ్ళ ను తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి కత్తి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ పట్టా భూమి నాలుగు ఎకరాలు ఉండగా అసైన్డ్ భూమి ఏడెకరాలను ఆక్రమించి రియల్టర్లు వెంచర్ వేసినట్లు తెలిపారు.పట్టా నాలుగు ఎకరాల భూమికి కూడా గ్రామపంచాయతీ నుంచి వెంచర్ వేసేందుకు ఎలాంటి అనుమతులు లేవనితెలిపారు. ఈ నేపథ్యంలో సబ్ కలెక్టర్ ఆదేశాల మేరకు హద్దురాళ్ళు తొలగించినట్లు తెలిపారు.

# యాదవ సంఘం నూతన భవనం ప్రారంభించిన గుత్త సుఖేందర్ రెడ్డి ఎమ్మెల్యే బాలు నాయక్..

- దేవరకొండ పట్టణంలో బంగారు గండి మైసమ్మ విగ్రహం ప్రతిష్టాపన...
- యాదవుల బలోపేతానికి కృషి చేస్తా...
- యాదవుల సదరం పండుగ,, శ్రీకృష్ణుని దేవాలయాన్ని ఏర్పాటు చేస్తా...
- దేవరకొండ పట్టణ యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ యాదవ్..





**దేవరకొండ ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి )**దేవరకొండ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన అఖిల భారత యాదవ సంఘం నూతన భవనాన్ని యాదవ సంఘం పట్టణ అధ్యక్షులు నలగాసు విజయ్ కుమార్ యాదవ్ అధ్యక్షతన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ యాదవ సంఘం నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని కుంకుడు చెట్టు దగ్గర ఉన్న మద్దెలమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన బంగారు గండి మైసమ్మ తల్లి విగ్రహాన్ని ప్రారంభించారు. నూతనంగా ఎన్నుకోబడిన దేవరకొండ పట్టణ యాదవ్ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ యాదవ్ కి దేవరకొండ శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్రెడ్డి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాసనమండలి చైర్మన్ గుప్త సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ యాదవ సంఘం నూతన భవనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అలాగే యాదవులు అంటేనే కష్టపడే మనస్తత్వం ఉన్నవారు కష్టపడుతూనే ఉంటారు అని అన్నారు తాను ఎల్లప్పుడూ యాదవులకి సహకరిస్తూనే ఉంటానని భవన నిర్మాణానికి మరియు ఇతర యాదవ కులస్తుల బలోపేతానికి ఎన్నో సంవత్సరాలుగా కృషి చేస్తున్నానని తెలిపారు. దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణంలో గిరిజనుల తర్వాత అత్యధిక సంఖ్యలో ఉన్నది యాదవులనని అయినప్పటికీ రాజకీయంగా ఇంకా ఎదగాలని కోరుకుంటున్నానని అన్నారు పట్టణంలోని యాదవుల ఎదుగుదలకు రాజకీయంగా ఆర్థికంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం యాదవ సంఘం అధ్యక్షులు నల్లగాసు విజయ్ యాదవ్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ అవకాశం ఇచ్చినటువంటి యాదవ సంఘం పెద్దలకు మరియు సహకరించిన ముఖ్య నాయకులకి అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు యాదవ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అలాగే వెనుకబడిన యాదవ కులస్తులను అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఎన్నో ఏళ్లుగా దేవరకొండ పట్టణంలో జరపని యాదవుల పెద్ద పండుగ అయినటువంటి సదరం పండుగను చేసి తీరుతానని ముఖ్యమైన యాదవుల కుల దైవం శ్రీకృష్ణుని దేవాలయాన్ని ఏర్పాటు చేస్తానని సభముఖంగా తెలియజేశారు అలాగే అందరూ సహకరించాలని ప్రతి ఒక్కరు సహకరిస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో దేవరకొండ పట్టణం యాదవలు యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు ముచ్చెర్ల ఏడుకొండలు యాదవ్ మాజీ ఎంపీపీ నల్లదాసు జానీ యాదవ్ నక్క వెంకటేష్ యాదవ్ నేతాల వెంకటేశ్ యాదవ్ గడ్డం వెంకటయ్య యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు కాసం వెంకటేశ్వర్లు యాదవ్, మరియు అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా అధ్యక్షులు ఇతర యాదవ కులస్తులు అన్ని రంగాల్లో అన్ని పార్టీలలో ఉన్న యాదవులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## పాఠశాలకు కంప్యూటర్లు బహుకరణ



**హాలియా,ఏప్రిల్4(ప్రజా జ్యోతి)**మండలంలోని చింతగూడెం ఉన్నత పాఠశాలలో ఇటీవల పదవ తరగతి పూర్తి చేసుకుని పాఠశాల విడిచి వెళ్తున్న విద్యార్థులు తాము చదివిన పాఠశాలకు కృతజ్ఞతగా రెండు కంప్యూటర్లను శుక్రవారం పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో బహుకరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బిరెడ్డి వేమారెడ్డి మాట్లాడుతూ తమ ఊరి బడిని అభివృద్ధి పరుచుకోవాలన్న ఆలోచన చిన్న వయసులోనే పిల్లలకు కలగడం అభినందనీయం అన్నారు.సుమారు నలభై వేల విలువ చేసే కంప్యూటర్లను అందించిన విద్యార్థులను అభినందించారు.సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్యాంప్రసాద్ మాట్లాడుతూ పాఠశాల ఆస్తుల పట్ల అందరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.డి పాషా, పురం వెంకటయ్య,పేర్ల వెంకటేశ్వర్లు,దూసరి మధు, ఉమాదేవి ,ఎండి మోహియుద్దిన్, సుజాత,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్స్ ప్లోరా ఒలంపియాడ్ లో కృష్ణవేణి విద్యార్థుల ప్రతిభ



**చిట్యాల ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి)**చిట్యాల పట్టణంలోని కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు ఎక్స్ ప్లోరా ఒలంపియాడ్ 2024 25 గాను విజేతలుగా పి దీక్షిత,పి హాసిని,వీ రిషిక నిలిచారు.శుక్రవారం నాడు రవీంద్రభారతిలో జరిగిన బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ శ్రీ వివి లక్ష్మీనారాయణ,సంఘాని రాజు విజేతలకు బహుమతులు అందజేశారు.విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ హరీ శంకర్ డైరెక్టర్ కె శ్రీధర్ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

## సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి- నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం



**నిడమనూరు, ఏప్రిల్ 04,(ప్రజాజ్యోతి):** సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. శుక్రవారం నిడమనూరు మండలంలోని ఎర్రబెల్లి , జూలకంటివారిగూడెం గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ పథకంలో ద్వారా మంజూరైన చెక్కలను లబ్దిదారులకు కాంగ్రెస్ నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలు వైద్య ఖర్చులతో ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఉండడానికి సీఎంఆర్ఎఫ్ పథకం ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. లబ్ధిదారులులపేదని వెంకయ్య రూ.46వేలు,సంద్రాల జనమ్మ రూ 28వేలు,బొబ్బ బిక్షం రెడ్డి రూ.21వేయి,మాశిముక్కు సంధ్య రూ.24వేల చెక్కలను లబ్ధిదారులకు ఈకార్యక్రమంలో ముంగి శివమరయ్య , కొండా శ్రీనివాస్ రెడ్డి, ఎర్రబెల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు

## బార్ అసోసియేషన్ ఎన్నికల్లో గ్రంథాలయ కార్యదర్శిగా ఎన్నికైన ప్రముఖ న్యాయ వాది సామ రవీందర్ రెడ్డి



**భువనగిరి,ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి)**యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో శుక్రవారం బార్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించడం జరిగింది.బార్ అసోసియేషన్ ఎన్నికల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టు,గ్రంథాలయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా,ఎన్నికైన ప్రముఖ సామ రవీందర్ రెడ్డి,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలైన కక్షిదారులకు తన వంతు న్యాయం చేస్తానని అన్నారు.అలాగే న్యాయ వాదులకు పూర్తి సహకారం అందిస్తూవారికి అండగా నిలబడ తానని,హామీ ఇచ్చారు.అదేవిధంగా లాయర్లపై జరిగే దాడులను తీవ్రంగా ఖండిస్తూ లాయర్లకు రక్షణ కల్పించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు.


## పదవ తరగతి పరీక్ష ఫలితాలను జీపిఏ పద్ధతిలో ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరిన బీస్మాట్



**భువనగిరి,ఏప్రిల్ 4 (ప్రజాజ్యోతి)** 2024-25 విద్యా సంవత్సర ప్రారంభం నుండి పదవ తరగతి విద్యార్థులకు జీపిఏ పద్ధతి ద్వారా విద్యా బోధన జరిగింది.కాని ప్రభుత్వం విద్యా సంవత్సరం చివరలో జీపిఏ పద్ధతి రద్దు చేస్తు జి ఒ జారిచేయడాన్ని బిస్మాట్ (బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోషి యేషన్ ఆఫ్ తెలంగాణ)సంఘం తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు శేఖర్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ పగిడాల జాలెందర్ రెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి, కోశాధికారి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో ఖండించడం జరిగింది. ఈ విధానం వల్ల కార్పోరేట్ పాఠశాలలకు లాభం చేకురుతుందని శాబట్టి మార్కుల విదానం రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు రపాత జీపిఏ పద్ధతిలో పరీక్షలు రాయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర విద్యార్థులు పదవ తరగతి ఫలితాలలో మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండడానికై జీపిఏ విధానంలోనే ఫలితాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇట్టి విషచరాన్ని ప్రభు త్వం పరిశీలించి సానుకులంగా స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని మనవి చేశారు.

## ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు పంపిణీ

**- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**



**నాంపల్లి,ఏప్రిల్, 04 (ప్రజా జ్యోతి):**మండల వ్యాప్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన మొత్తం 23 చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేయడం జరిగింది. సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన ఏడు లక్షల నాలుగు వేల రూపాయలు చెక్కుల రూపంలో అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి, తాజా మాజీ జడ్పీటీసీ ఏవీ రెడ్డి, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, సింగిల్ విండో చైర్మన్ గట్టుపల్లి నర్సిరెడ్డి, సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సంజీవరెడ్డి రాజు, పానగంటి వెంకన్న గౌడ్, శీలం జగన్మోహన్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు పానగంటి వెంకటయ్య , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి జరిగింది శూన్యం...!

**- సీఎల్పీ మాజీ నేత జానారెడ్డి పై ఆచితూచి మాట్లాడాలి**

**- మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి**



**హాలియా,ఏప్రిల్4(ప్రజా జ్యోతి)** నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధిపై మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నటన చూపిస్తూ కపట ప్రేమ ఒలగబొస్తున్నారని మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. శుక్రవారం హాలియా మార్కెట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కంపాసాగర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ పై భగత్ కు కనీస పరిజ్ఞానం లేదని నాడు మంత్రి గా ఉన్న కుందూరు జానారెడ్డి హయాంలోని అఖిలపక్ష పార్టీలను ఏకం చేసి రైతుల నుండి 300 ఎకరాలకు పైగా భూమిని అగ్రికల్చర్ యూనివర్సిటీకి కేటాయించిన ఘనత జానారెడ్డి కే దక్కుతుందని పేర్కొన్నారు.కంప సాగర్ అగ్రికల్చర్ సంస్థకు కేటాయించిన డిగ్రీ కళాశాల ను హుజూర్ నగర్ కు తరలించాం ఓని అబద్ధాలు మాట్లాడడంలో భగత్ కు అవగాహన లేదని ఆరోపించారు.కంప సాగర్ అగ్రికల్చర్ కళాశాలకు ఎటువంటి డిగ్రీ కళాశాల మంజూరు కాలేదని ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి పై అనవసర ఆరోపణలకు పాల్పడుతున్నారని విమర్శించారు.గత ప్రభుత్వంలో నియోజకవర్గంలో ఎక్కడ పోస్టింగ్ కావాలన్నా రూ.లక్షల కొద్ది డబ్బులు చేతులు మారాయని నేడు మా ప్రభుత్వ పరిపాలనలో మా నాయకులు జానారెడ్డి,రఘువీర్ రెడ్డి,జైవీర్ రెడ్డి చిల్లిగవ్వకు కూడా ఆశపడకుండా అధికారులకు పోస్టింగులు ఇస్తున్నారని ఇందులో మా నాయకుల నిజాయితీని ప్రశ్నించే హక్కుఎవరికీ లేధని అన్నారు.గత ప్రభుత్వంలో ప్రాజెక్టుల పేరిట రూ.కోట్లాది రూపాయల కమిషన్ లకు పాల్పడ్డారని ఆరోపించారు.తమ ప్రభుత్వం ఆదర్శవంతమైన పాలన చేస్తుందని పేర్కొన్నారు.స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డిని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మందలించారని అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని ఈ ప్రాంత ప్రజల ప్రాణాల కోసం తమ ఎమ్మెల్యే నిత్యం కృషి చేస్తున్నారని ఇందులో భాగంగానే అత్యవసర సమయంలోనే ఓ ప్రాణాన్ని కాపాడుకునేందుకు ఫోన్ మాట్లాడాల్సి వచ్చిందని వివరించారు.విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమ ఎమ్మెల్యే జైవీర్ రెడ్డిని అభినందించిన విషయం తెలియదన్నారు.వ్యక్తిగత ఆరోపణలు మానుకొని నియోజకవర్గ అభివృద్ధి పై రాజకీయ ఆరోపణలు చేస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని అన్నారు .తమ నాయకుడు ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి ప్రభుత్వం నుండే కాకుండా తమ సొంత ఖర్చులతో నియోజకవర్గ ప్రజలను ఆదుకుంటున్నారని ఇందులో భాగంగానే రూ. 70 లక్షలతో నియోజకవర్గంలోని వస్తి గృహాల విద్యార్థులకు బ్లాంకెట్లు నాగార్జునసార్ పట్టణంలో బీసీ గురుకుల విద్యార్థుల కోసం ఫ్లైఓవర్ బ్రిడ్జిని రూ.50 లక్షల రూపాయల స్వంత ఖర్చులతో నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయించిన గొప ్ప వ్యక్తి అని కొనియాడారు. నియోజకవర్గ సమస్యలపై మాట్లాడే కనీస అర్హత మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కు లేదని తెలిపారు.సమావేశంలో మార్కెట్ వైస్ చైర్మన్ కాల్ సాని చంద్రశేఖర్ యాదవ్,త్రిపురారం మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిరెడ్డి,అనుముల శ్రీనివాసరెడ్డి,బిట్టు రవి, వెంకటేశ్వర్లు,నకిరేకంటి సైదులు తదితరులు ఉన్నారు.

# కులవృత్తులను నిర్వీర్యం చేస్తున్న "కాంగ్రెస్ ప్రభుత్వం"

- 'చేనేత' ఉసురు తీయొద్దు
- మత్స్యకారులకు అందించాల్సిన చాప పిల్లలు ఏవి?
- గీత కార్మికులకు ప్రమాద బీమా ఉసేలేదు?
- కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో వెంటనే అమలు చెయ్యాలి
- మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్
- పోచంపల్లిలో చేనేత మగ్గాలను సందర్శించిన మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్
-రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్







**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)**కాంగ్రెస్ ప్రభుత్వ హాయంలో కులవృత్తులను పూర్తిగా నిర్వీర్యం పరుస్తుందని, చేనేత కార్మికులకు చేయూత నిచ్చిచ్చేందుకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ కార్యక్రమాలను నేడు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రద్దుచేయడం వల్ల చేనేత కార్మికులు బతకలేని స్థితి దాపురించిందని రాష్ట్ర మాజీ మంత్రి వి.శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణంలో రాష్ట్ర కల్లు గీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవి కుమార్ తో కలిసి పలు చేనేత కార్మికుల గృహాలను సందర్శించి, మగ్గాల పనితీరును, చేనేత కార్మికుల స్థితిగతులను మాజీ మంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవన్నీ అమలు చేసి వారికి మరింత మేలు చేయాలి గాని, ఉన్న స్కాంలను రద్దు చేసి చేనేత కార్మికుల ఉసురు తీయొద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రైతుల మాదిరిగానే రెండు లక్షల రుణ మాఫీ వెంటనే అమలు చేయాలని కోరారు. సంక్షేభంలో కొరకు పోతున్న చేనేతను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం వచ్చాక మత్స్యకారులకు అందించాల్సిన చాప పిల్లలు అందించకపోవడంతో వారికి అదనపు భారం పడి పూర్తిస్థాయిలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో చేనేత కార్మికులకు నూలుపై అందించే సబ్సిడీని పూర్తిగా తొలగించడం సరికాదని ఆయన అన్నారు. గీత కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు ఇస్తానని చెప్పి ఇంతవరకు అమలు చేయకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ కుల వృత్తులపై చిన్నచూపుని చూపుతుంది ఆయన విమర్శించారు. చేనేత కార్మికుల పూర్తిస్థాయిలో ఆదుకోవడంతోపాటు నేతన్న పొదుపు పథకాన్ని వెంటనే ప్రారంభించి వారికి ప్రోత్సాహకాలు అందించే విధంగా చేనేత వస్త్రాల కొనుగోలు టెస్కో ద్వారా చేపట్టి వారికి మార్కెట్ సౌకర్యాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి బిఆరెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గునిగంటి మల్లేష్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహా, యువజన నాయకులు చింతకింది కిరణ్, సీతా శ్రవణ్ చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# కిమ్స్ ఆసుపత్రిలో క్షయ వ్యాధి పరికరం ప్రారంభించిన:డా.కళ్యాణ్ చక్రవర్తి

**- ట్రునాట్ టెస్టింగ్ పరికరం ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు వ్యాధి నిర్ధారించడంలో కీలక పాత్ర**

**- ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్న వారికి ఈ పరికరం వరం లాంటిది**



**నార్కట్ పల్లి ఏప్రిల్04(ప్రజా జ్యోతి)** క్షయ వ్యాధి నిర్ధారణలో జాప్యం తగదు అని డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అన్నారు. నార్కట్ పల్లి కామినేని ఆసుపత్రిలో టీబీ వ్యాధి నిర్ధారణ వేగవంతంగా నిర్ధారించే ఖచ్చితమైన ఫలితాల కోసం ఉపయోగించే ప్రాథమిక ట్రునాట్ టెంస్టింగ్ పరికరం ప్రారంభించిన డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అనంతరం మాట్లాడుతూ క్షయ వ్యాధి ఒక ప్రమాదకరమైన అంటూ వ్యాధి నిర్ధారణలో జాప్యం ఉంటే వ్యాధి తీవ్రత పెరగడమే కాకుండా ఇతరులకు కూడా వ్యాపించే ప్రమాదం ఉంటుందని ఈ తరహా ఆధునిక పరికరాల గ్రామీణ ప్రాంత ప్రజలకు సమయానుకూలంగా చికిత్స అందేలా చేయడంలో కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. కామినేని మెడికల్ కళాశాల సూపర్డేనటెడ్ డాక్టర్ పి వి రామ్మోహన్ మాట్లాడుతూ ట్రునాట్ పరికరం ఏర్పాటు నార్కట్పల్లి మండలం తో పాటు పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలకు తక్కువ సమయంలో క్షయ వ్యాధి నిర్ధారణ జరిగే అవకాశం లభిస్తుంది ముఖ్యంగా ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇది వరం వంటి పరిష్కారం అవుతుందని వివరించారు. డాక్టర్ నమియుద్దీన్ మాట్లాడుతూ ఈ పరికరం ద్వారా కొన్ని గంటల వ్యవధిలో కచ్చితంగా టీబి నిర్ధారణ సాధ్యమవుతుందని సాధారణ టెస్టులతో పోలిస్తే ఇది వేగంగా విశ్వసనీయంగా పనిచేస్తుందని దీంతో త్వరిత నిర్ణయాలు తీసుకొని చికిత్స ప్రారంభించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ టీబి డా.రవిప్రసాద్ ప్రపంచ ఆరోగ్య సంస్థ కన్సల్టెంట్ కామినేని మెడికల్ కళాశాల పల్మనాలజీ, మైక్రో బయాలజీ, కమ్యూనిటీ మెడిసిన్ విభాగాల అధిపతులు మెడికల్ సిబ్బంది అజయ్, సైదులు,అంజన్,నవనీత తదితరులు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు: వేముల వీరేశం

**- రైతు పండించిన పంట చివరి గింజ వరకు కొనుగోలు చేస్తాం**

**- చిట్యాల మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం**





**చిట్యాల ఏప్రిల్04(ప్రజా జ్యోతి)**చిట్యాల మండలంలోని వట్టిమర్తి, చిట్యాల పట్టణ కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. ప్రభుత్వం ఏ గ్రేడ్ రకం ధాన్యానికి రూ .2320 లు చెల్లిస్తుందని సన్న రకం వడ్లకి అదనంగా 500 రూపాయల బోనస్ కూడా అందిస్తుందని గుర్తు చేశారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యాన్ని ప్రభుత్వం సూచించిన ప్రకారం తేమ శాతాన్ని చూసి వెంట వెంటనే మిల్లులకు తరలించి రైతుల ఖాతాల్లో డబ్బులు పడేలా చూడాలని అలాగే కొనుగోలు కేంద్రాలకు వస్తున్న ధాన్యం, ఇంకా రావాల్సిన ధాన్యం ఎంత అనే వివరాలను ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం చిట్యాల మండలంలోని నేరడ,ఉరుమడ్ల, ఎలికట్టే గ్రామాలలో పిఎసిఎస్ చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదం మోహన్ రెడ్డి లు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మార్వో జీ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, కో-ఆపరేటివ్ సొసైటీ ల పర్యవేక్షణ అధికారి రేణుక, వెలిమినేడు పిఎసిఎస్ చైర్మన్ ఏనుగు రఘు మా రెడ్డి,ఏవో గిరిబాబు, ఎ ఎంసీ మేనేజర్ జానయ్య మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం, మండల కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ నరసింహ, దుబ్బాక రజనీకాంత్ రెడ్డి, ఎలికట్టే పాల సంఘం చైర్మన్ గుత్తా యాదగిరి రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కోనేటి యాదగిరి, ఎద్దుల పూరి కృష్ణ,అద్దెల లింగారెడ్డి,ఏర్పుల పరమేష్, బొబ్బలి రాంరెడ్డి, పల్లపు బుద్ధుడు, కోనేటి కృష్ణ, బట్టు ఐలేష్,నర్ర వేణు రెడ్డి, కొసనం అశోక్, ఇమ్రాన్, నూతి సైదులు, జిట్టా బిక్షం, వడ్డేపల్లి చైతన్య, మిర్యాల వెంకన్న, లడే రాములు, ఏ ఈ ఓ లు మనీషా, శశాంక, పిఎసిఎస్ సెక్రటరీలు వివిధ హోదాలలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం

**- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి**





**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి)** మండలంలోని భీమనపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజున యంత్ర ప్రతిష్ట, కలశ ప్రతిష్ట బలిహరణం పూర్ణవతి మంగళహారతి యంత్ర పుష్పం తీర్థప్రసాద వినియోగం వేదపండితులు శాస్త్రోక్తంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు ఆనిరెడ్డి జగన్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి బిఆరెస్ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి బిఆరెస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి రావుల శేఖర్ రెడ్డి బత్తుల శ్రీశైలం గౌడ్ బత్క లింగస్వామి సామల మల్లారెడ్డి ఆలయ ఉపాధ్యక్షులు కల్యూరి పాండు కోశాధికారి సిలువేరు నరసింహ ప్రధాన కార్యదర్శి బుడుగు భానుచందర్ కార్యవర్గ సభ్యులు బద్దం లక్ష్మారెడ్డి సింగం సాయిలు జమ్ముల జంగారెడ్డి గంగాదేవి రాజు కంటి లింగస్వామి చంద్ర వాసు రెడ్డి కొమ్ము శ్రీను తిమ్మగల రవి భక్తులు యువకులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హామీలు నెరవేర్చకపోతే 19న సమ్మె

**గరిడేపల్లి,ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):**
గ్రామ పంచాయతీ కార్మికుల హామీలు నెరవేర్చకపోతే ఈ నెల 19 న నిరవాధిక సమ్మె కు వెళుతున్నట్లు సిఐటీయు జిల్లా నాయకులు యాకుబ్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల ఎంపీడీవో సరోజ కి కార్మికుల సమ్మె నోటీసు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన ఎన్నికల హామీ మేరకు జనవరి 2025 నుంచి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలను చెల్లించి,జీవో నెం.51 ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేసి రెండవ పీఆర్సీని వర్తింపజేయాలన్నారు. వేతనాలను రూ.18,000 కు పెంచి పది లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.గత జులై నుండి డిసెంబరు వరకు ట్రెజరీలో నిలిచిపోయిన బకాయిలను విడుదల చేసి, వేతనాలు చెల్లింపులు జరిగే జాప్యానికి శాశ్వత పరిష్కారం చూడాలన్నారు. హామీలు నెరవేర్చకపోతే 19 న సమ్మెబాట చేపడతావన్నారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కొండ సైదులు,బాలకృష్ణ,వీరస్వామి, వరప్రసాద్,మామిడి గోపి, సైదులు,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం.

**సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం ఎమ్మెల్యే బాలునాయక్.**







**మల్లేపల్లి,ఏప్రిల్ 4, ( ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని మల్లేపల్లి పట్టణ కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రేషన్ దుకాణాల వద్ద సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు,అధికారులతో కలిసి ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి గారి చొరవతోనే రాష్ట్రంలో పేదలకు సన్న బియ్యం పథకం అమలు జరిగిందన్నారు.దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ కార్యక్రమం చేపడుతున్నాం అని అన్నారు.ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియమ్మ, రాహుల్ గాంధీ ఆలోచనలతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ రంగాలలో సువర్ణ పాలనను సీఎం రేవంత్ రెడ్డి గారు అందిస్తున్నారని అన్నారు.పేదలు కూడా సంపన్నులతో సమానంగా సన్న బియ్యం తినే విధంగా సన్న బియ్యంను అందించాలనే గొప్ప ఆలోచన సీఎం రేవంత్ రెడ్డి గారు చేసి ఉగాది పర్వదినాన పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు రైతు సహకార సంఘం చైర్మన్ డాక్టర్ వేణుధ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన రెడ్డి, మాజీ ఎంపీపీ రేఖ శ్రీధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్, జెడ్పిటిసి సలహాదారులు యుగంధర్ రెడ్డి, బంజారా సేవా సంఘం మండల అధ్యక్షులు లాలునాయక్, మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచ్లు వార్డు సభ్యులు యువజన కాంగ్రెస్ నాయకులు మహిళా సంఘాల నాయకులు , ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**నల్లగొండ డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి**



**హాలియా,ఏప్రిల్4 (ప్రజా జ్యోతి)** ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న గిట్టుబాటు ధరను పొందాలని డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డి,డి సి ఓ పాత్య నాయక్ లు అన్నారు.శు క్రవారం అనుముల మండలం పులిమామిడి, శ్రీనాధపురం,రామడుగు, ఇబ్రహీంపేట,మారేపల్లి గ్రామాల్లో ఐకెపి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులు 17% తేమ కలిగిన ధాన్యాన్ని శుభ్రపరచుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకు వచ్చినట్లయితే 2,320 రూపాయల మద్దతు ధర పొందవచ్చు అని సూచించారు. రైతుల ఖాతాలో డబ్బులు కూడా వెంటనే జమవుతాయని రైతులు అందుకుగాను ట్యాబ్ ఆపరేటర్ కు కావలసిన పత్రాలను అందజేయాలన్నారు. ధాన్యం కొనుగోలను సీరియల్ ప్రకారం కొనుగోలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో యడవెల్లి నరేందర్ రెడ్డి,కుందూరు వెంకటరెడ్డి,గౌని రాజ రమేష్ యాదవ్,నల్లబోతు వెంకటయ్య,డీపీఎం అరుణ్ కుమార్,మార్కెటింగ్ పిడి జ్యోతి, ఎపిఎం కళావతి,ఏవో సరిత, సీఈఓ రావుల సత్యం,పిఎసిఎస్ డైరెక్టర్లు నాగయ్య,వెంకట య్య, ధనలక్ష్మి,వెంకటరెడ్డి, మజహారుద్దీన్,శ్రీనివాస్,సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోరందుకున్న మోతె డబల్ బెడ్ రూమ్ విక్రయాలు

**విక్రయాలకు పాల్పడ్డ వారిని గుర్తించి అధికారులు స్వాధీనం చేసుకోవాలి**

**మాజీ ప్రజా ప్రతినిధి సహకారంతో వసూళ్లకు పాల్పడ్డ వారిని గుర్తించాలి**

**డబ్బులు ఇస్తేనే లబ్ధిదారుల జాబితాలో చేర్చారు అంటున్న గ్రామస్తులు**

**లబ్ధిదారుల లిస్టులో పేరు ఒకరిది ఇళ్లలో ఉండేది మరొకరు**

**మోతె డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల లిస్టు పై విచారణ చేపట్టాలి**



**మోతె ఏప్రిల్ 4 ( ప్రజా జ్యోతి ):**గత ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు డబల్ బెడ్ రూమ్ అందించాలని మహోన్నత లక్ష్యంతో డబల్ బెడ్ రూమ్ లు పంపకాలు జరిగినవి అందులో భాగంగా మోతె మండల కేంద్రంలో 64 డబల్ బెడ్ రూములు నిర్మాణాలు మంజూరైనవి నిరుపేద కుటుంబాలకు అందజేయాలని ఉద్దేశంతో అధికారులు ఇంటింటికి తిరిగి కడు నిరుపేదలను గుర్తించి వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేసిన సంఘటనలు ఉన్నవి. వాటిని కాదని గత ప్రభుత్వంలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధి మరొక పైరవి కారి కలిసి 64 ఇండ్లను లబ్ధిదారులకు అందాలంటే ఒక్కో మనిషి నుంచి యాభై వేల రూపాయల పైబడి వసూలు చేసినట్టు ఆరోపణలు వస్తున్నవి 64 ఇండ్లలో 20 మందికి పైబడి మోతె గ్రామానికి చెందిన వారు కాదు వారు మరో గ్రామాలలో నివాసం ఉంటున్నారు.కొంత మందికి ట్రాక్టర్లు 5 ఎకరాల పైబడి వ్యవసాయ భూమి గ్రామంలో పెద్ద ఇల్లు ఉన్నవారు డబ్బులు అధికంగా ఇవ్వడంతో వారికి అందజేయడం జరిగింది వారు ప్రస్తుతం ఒక్కో ఇంటికి ఐదు లక్షల పైబడి విక్రయిస్తూ వారి వద్ద నుంచి తెల్ల పేపర్ పై క్రయవిక్రయాల కాగితాలు పెద్ద మనుషుల సమక్షంలో రాసుకుంటున్నారు. గత వారం రోజుల నుంచి మోతె గ్రామంలో డబల్ బెడ్ రూమ్ ఇల్లు విక్రయిస్తామని బేరాలు మధ్యవర్తుల ద్వారా కుదుర్చుకుంటున్నారు.అందులో భాగంగా రెండు రోజుల క్రితం 4 ఇళ్లలో లబ్ధిదారుల జాబితాల ఉన్నవారు కాకుండా మరో వ్యక్తులు చేరారు.ఈ తతంగం మాజీ ప్రజాప్రతినిధికి అనుకూలంగా ఉన్న ఒక వ్యక్తి పైరవీలు నడుపుతున్నాడు నిరుపేద కుటుంబాలైన బుడగ,జంగాలు గత 20 సంవత్సరాలు పైబడి ఈ గ్రామంలోని డేరాలు కర్రలతో వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. వారు గత పది సంవత్సరాల నుంచి ఇల్లు కావాలని అప్పటి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు వినతి పత్రాలు అందజేసిన వారికి అందజేయకుండా నాయకులు అధికారులు కలిసి డబ్బులు తీసుకొని అన్ని విధాలుగా ఉన్నవారికి అందజేశారు.ఈ విషయమై ఇప్పటికే గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి అధికారుల దృష్టికి తహసీల్దార్ వినతి పత్రాలు అందజేసిన చర్యలు మాత్రం చేపట్టడం లేదు ఇప్పటికైనా నిరుపేద కుటుంబాలకు చెందిన వారిని గుర్తించి వారికి అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ మండల తహసీల్దార్ 64 బెడ్రూంలో లబ్ధిదారుల వివరాలను సేకరించి వారు అర్హులా, అనర్హులా అని విచారణ చేపట్టి వారి వద్ద నుంచి డబల్ బెడ్రూం అని స్వాధీనం చేసుకోవాలి మాజీ ప్రజాప్రతి సహకారంతో వసూళ్లకు పాల్పడ్డ వ్యక్తులను గుర్తించి వారిపై చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.



**బాధితురాలు వివరణ :** నేను మోతె మండల కేంద్రానికి చెందిన మేకల పుష్పలతని గత 20 సంవత్సరాల నుండి నర్సింహులగూడెం రోడ్డుకు ఉన్న పెంకుటిల్లు పై నల్ల పట్టా వేసుకొని జీవనం కొనసాగిస్తున్నాను, అధికారులు రాజకీయ నాయకులు డబల్ బెడ్రూం విషయంలో డబ్బులు అధికంగా ఎవరు ఇస్తే వారి పేర్లను అర్హులా జాబితాలో చేర్చారు.



**తహసీల్దార్ వివరణ :** డబల్ బెడ్ రూమ్ విషయంపై తహసిల్దార్ ను ఫోన్లో సంప్రదించగా అతని ఫోన్ అందుబాటులో లేదని చెప్తుంది.

# లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలి





**నడిగూడెం, ఏప్రిల్ 4, ప్రజా జ్యోతి:** విద్యార్థులు ఎంచుకునే లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరము శ్రమించాలని నడిగూడెం తాసిల్దార్ వి. సరిత అన్నారు. స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో శుక్రవారం స్కూల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడారు. ప్రభుత్వము పేద విద్యార్థులకు ఎన్నో సౌకర్యాలు కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకొని తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. గురుకులాల్లో నాణ్యమైన విద్యను బోధిస్తున్నారు అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి దాసరి సంజీవయ్య మాట్లాడుతూ గురుకుల విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతున్నారు అన్నారు. వీరి వెనక ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రోత్సాహము ఎంతగానో ఉందన్నారు. ఆత్మవిశ్వాసంతో చదువుకోవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. డాక్టర్ విద్యాసాగర్, ఎస్సై అజయ్ కుమార్ మాట్లాడుతూ తాము కూడా రెసిడెన్షియల్ పాఠశాలల్లో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగామన్నారు. రెసిడెన్షియల్ విద్య పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. సమాజంలో గుర్తింపు కలగాలంటే ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్నారు. చదువుతోనే విజ్ఞానము వస్తుందని ఆ తర్వాత జీవితములో స్థిరపడతామన్నారు. ఎంతోమంది విద్యార్థులకు గురుకుల పాఠశాలలు ఉన్నతంగా ఎదగటానికి తోడ్పడ్డాయి అన్నారు. విద్య అనే ఆయుధము క్రమం తప్పకుండా ఉపయోగించుకోవాలన్నారు. సాధించిన విజ్ఞానము జీవితాంతము ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వచ్చిన అతిథులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చింతలపాటి వాణి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి

## - కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి




**కోదాడ టౌన్, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** కోదాడ కె ఆర్ ఆర్ అటానమస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మినీ యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కె ఆర్ ఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం (స్పోర్ట్స్ డే) నిర్వహించిన సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కొండపల్లి రాఘవమ్మ రంగారావు కోదాడ ప్రాంత విద్యాభివృద్ధి కోసం 55 ఎకరాలు దానం ఇవ్వడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. వారి ఆశయం కలలు నెరవేర్చే విధంగా కేఆర్ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాముల ు అవుతామని పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించే కొత్త కోర్సులు పీజీ కోర్సులు మంజూరు చేయడంతో పాటు కళాశాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు.కళాశాల విద్యార్థులను చూస్తుంటే ఆర్కిటెక్ ఇంజనీర్ గా చదివిన రోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్తో పెడదారిన పడుతున్న పరిస్థితులు ఉన్నాయని వాటి నుంచి బయటపడి మంచి పుస్తకాలను చదివి గొప్పగా రాణించి కళాశాలకు తల్లిదండ్రులకు కోదాడ ప్రాంతానికి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు సామాజిక సేవ అలవర్చుకోవాలన్నారు. కళాశాలకు ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హడస రాణి మేడం కళాశాల అభివృద్ధి నివేదిక చదివి వినిపించి మాట్లాడుతూ కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నత హోదాలో ఉన్నారని అందరూ కళాశాల అభివృద్ధి కోసం కృషిచేసి నాటి పూర్వ వైభవ్ కళాశాలకు తేవాలని పిలుపునిచ్చారు. అనంతరం వివిధ సబ్జెక్టులలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బంగారు పతకాలు, క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్స్ డాక్టర్ అందే సత్యం, అరవపల్లి శంకర్, మంత్రి ప్రగడ శ్రీధర్, రిటైర్డ్ టీచర్ ఎం రామారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతమ్మ, వైస్ చైర్మన్.. అధ్యాపక బృందం బి. సైదిరెడ్డి, డాక్టర్ నిర్మల కుమారి, శ్రీలత, నాగిరెడ్డి, ఫ్రాన్సిస్ యాకోబ్, వి.వి.రెడ్డి, జి సైదులు, ఎస్ఎం రఫీ, పల్లపాటి సైదులు, టి. రాజు,కే సైదులు, ఆకుల రాజు, సైదమ్మ, సుమలత, జి ఎల్ ఎన్ రెడ్డి, విజయకర్ మల్లయ్య, శ్రీలక్ష్మి, సూపరిండెంట్ యాదమ్మ, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# గ్రూప్ వన్ అధికారిగా మెరిసిన యువ విద్యార్థిని

## కోచింగ్ లేకుండానే మొదటి ప్రయత్నంలోనే విజయం
## కలెక్టర్ కావడమే లక్ష్యం -జువేరియా





**మిర్యాలగూడ, ఏప్రిల్ 04,( ప్రజాజ్యోతి ):**పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునీ,ఉన్నత స్థాయి ఉద్యోగాన్ని పొందా లంటే ఎంతో శ్రమ, లక్ష్యం, పట్టుదల, ఏకాగ్రతతో ముందుకు సాగినప్పుడే ఏదైనా సాధించవచ్చని ఓ యువ విద్యార్థిని నిరూపించింది. డిగ్రీ పూర్తి కాగానే గ్రూప్-1నోటిఫికేషన్ పడ గా దానికి దరఖాస్తు చేసుకోని సొంతంగా పరీక్షలకు సిద్ధమై మొదటి ప్రయత్నం లోనేవిజయం సాధించి తోటి అభ్యర్థులకు స్పూర్తి గా నిలిచారు. ఇష్టపడి చదివితే ఏదైనా సాధించవచ్చునినిరూపించింది. మిర్యాలగూడ పట్టణం బంగారుగడ్డ కు చెందిన చిరువ్యాపారి ఎండి.మౌజంఅలీ, అమీనాబి రెండవ కుమార్తె జువేరియా ఇటీవల ప్రకటించిన గ్రూప్-1 ఫలితాల్లో 465.5 మార్కులతో మల్టీ జోన్-2లో162వ ర్యాంకు, బీసీ-ఈ కేటగిరిలో ఆరో ర్యాంకుసాధించింది. పట్టణబంగారుగడ్డలో కైరలి స్కూల్లో1నుండి 7వతరగతి, 8-10వ తరగతిలోచైతన్యనగర్‌లోని ఆదిత్య స్కూల్లో చదవగా, ఎస్ఎస్సిలో 10జీపీఏ సాధించింది. కేఎల్ఎన్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ విభాగంలో 989మార్కులు సాధించిటాప్ ర్యాంకర్‌గా నిలిచింది. ఆమెసాధించినమార్కులకు గాను 2020-23లో కేంద్ర ప్రభుత్వం నుండి సంవత్సరానికి రూ.1లక్ష చొప్పున మూడు సంవత్సరాల డిగ్రీకి రూ.3లక్షలు మెరిట్ స్కాలర్‌షిప్ పొందారు. 2023లోహైద్రాబాద్ కోఠి ఉమెన్స్ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసుకోని అత్యుత్తమ ఫలితాలు సాధించి,యుజీసీ ఛైర్మన్ జగదీష్ కుమార్ చేతుల మీదుగా గోల్డ్‌మెడల్ తీసుకుంది. 2024లో గ్రూప్-1 నోటిఫికేషన్ పడగా దరఖాస్తు చేసుకోని ప్రిపేర్ అయింది. మౌజం అలీ మొదటి కుమార్తె సుమయ్య పర్వీన్ ఇంటర్మీడియట్ పూర్తి కాగానే టీటీసీ ద్వారా డీఎస్సీ రాసి ఉర్దూ మీడియంలో జిల్లా మొదటి ర్యాంకు సాధించి ప్రస్తుతం కోదాడ ఉర్దూ మీడియం పాఠశాలలో ఎస్‌జీటీగా పనిచేస్తుంది.

**సొంతంగానే పరీక్షకు సిద్ధం :-** గ్రూప్స్‌కు ప్రిపేర్ అయ్యే వారు ఆయా కోచింగ్‌సెంటర్లలో సుదీర్ఘంగా కోచింగ్ తీసుకుంటారు. కాని జువేరియా ఎలాంటి కోచింగ్ తీసుకోకుండానేసొంతంగానే సిద్ధమై మొదటి ప్రయత్నంలోనేగ్రూప్-1 ఉద్యోగాన్ని సాధించింది. 465.5 మార్కులతో మల్టీజోన్‌లో 6వ ర్యాంకు, బీసీ-ఈ కేటగిరిలో వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 162వ ర్యాంకు సాధించింది. రోజుకు12-14గంటలపాటు నిరంతరం చదవడం, ఇంట్లో కూర్చొనే చోట హాల్‌లో, బెడ్‌రూమ్‌లో, కిచెన్‌లో తమకు అవసరమైన మెటీరియల్‌ను చాట్‌లో పొందుపరుచుకోని బెడ్ రూం, డ్రాయింగ్ రూం గోడలకు అంటించి నిత్యం చూస్తు ఉండేది. కూర్చున్న, నిలచి ఉన్న ఆ చాట్‌లను చూసుకోని అందులో ఉన్న విషయాలను ఒకటికి రెండుసార్లు నెమరువేసుకునేది. దీనికి తోడు యూట్యూబ్, నెట్ ద్వారాఅవసరమైనసమాచారాన్ని సేకరించుకోనిసిద్ధమయ్యారు. మొదటిప్రయత్నంలోనే విజయం సాధించి గ్రూప్-1 యువ అధికారిగా నిలిచిం ది.

**కలెక్టర్ కావడమే లక్ష్యం - జూవేరియా :-**
చిన్నప్పటి నుండే కలెక్టర్ కావాలని ఉందని జువేరియఅన్నారు.గ్రూప్-1 సాధించడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.ముఖ్యంగా చదవాలనే తపన, ఇష్టం, పట్టుదల గ్రూప్-1 సాధించేందుకు ఎంతోఉపయోగపడిందన్నారు. డిగ్రీ పూర్తయ్యే వరకు గ్రూప్స్ రాస్తానని అనుకోలేదన్నారు. డిగ్రీ పూర్తికాగానేనోటిఫికేషన్ రాగానే దరఖాస్తు చేసుకున్నానని వెంటనే దానికి అవసర మెటీరియల్‌నుయూట్యూబ్, నెట్ ద్వారా సేకరించు కున్నాను. ఆయా మెటీరి యల్స్‌ను హైద్రాబాద్ నుంచి తెప్పించుకోని రోజుకు 12నుంచి 14గంటలు చదివానన్నారు. కలెక్టర్ అయి పేద ప్రజలకు సేవలు అందిస్తానన్నారు. నా విజయం వెనుక నా తల్లింద్రుల ప్రోత్సాహం ఉందన్నారు.

## ప్రతిపక్ష పార్టీల అసత్య ప్రచారాలను సోషల్ మీడియా వేదికగా యూత్ కాంగ్రెస్ దీటుగా తిప్పి కొట్టాలి
## విజయ్ భాస్కర



**కోదాడ టౌన్, ఏప్రిల్ 4 (ప్రజా జ్యోతి):** జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ.ఏప్రిల్ 3న సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్ మరియు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇన్చార్జ్ పాలకూరి రవికాంత్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన తొలి జిల్లాస్థాయి యూత్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.. ఇటు సమావేశంలో జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ విజయ్ భాస్కర మాట్లాడుతూ అధికారం చేపట్టిన అతికొద్ది కాలంల ోనేతెలంగాణను అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై అసూయతో ఓర్చుకోలేక సోషల్ మీడియా వేదికగా ప్రతిపక్ష పార్టీలు అసత్య ప్రచారాలను చేస్తున్నాయి అని,ఇటువంటి ఈ తీరు కొండను చూసి కుక్కలు మొరిగినట ్ల గా ఉందని ఎద్దేవ చేశారు.కాంగ్రెస్ పార్టీలో ఉన్న యువ నాయక త్వంకి అదే సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలను దీటుగా తిప్పి కొట్టాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు.సోషల్ మీడియా వేరు యూత్ కాంగ్రెస్ వేరు కాదని సోషల్ మీడియా అంటేనే యూత్ కాంగ్రెస్ అని వ్యాఖ్యానించారు. త్వరలోనే రాపిడ్ సోషల్ మీడియా ఫోర్స్ తయారు చేసుకుని ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా అసత్య ప్రచారాలు చేసే ప్రతిపక్ష పార్టీల యొక్క చెంప చెల్లు మనిపించే విధంగా వ్యవహరిస్తామని తెలియపరిచారు ఈ కార్యక్రమంలోకోదాడ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అజీమ్ భాయ్ కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నరేష్ గౌడ్, చిలుకూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీనారాయణఉత్తమన్న సోషల్ మీడియా వారియర్ సుమంత్‌తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సంకెళ్ల నుండి భారత భూమాతకు విముక్తి అద్భుత ఘట్టం

## భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు



**గరిడేపల్లి,ఏప్రిల్ 04(ప్రజా జ్యోతి):** వక్ఫ్ బోర్డు సంకెళ్ల నుండి భారత భూమాతకు విముక్తి కలిగించటం ఓ అద్భుతమైన ఘట్టమని భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన ఒకే దేశం ఒకే చట్టం పేరుతో అద్భుత ఆవిష్కరణకు శ్రీకారం చుట్టి వక్ఫ్ బోర్డు నుండి భారత భూమాత సంకెళ్ల బంధం పార్లమెంట్ లో విడిపించి చిరస్మరణీయమైన ఘట్టానికి బిజెపి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు.వక్ఫ్ చట్టంలో మార్పులు తీసుకొచ్చేందుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిపాదన సవరణ బిల్లు ఆమోదం పొందడం శుభపరి ణామన్నారు.విపక్షాల విమర్శలను తిప్పికొడుతూ సంయుక్త పార్లమెంటులో కమిటీ ఏర్పాటు చేసిందని,ఈ కమిటీ 38 సార్లు సమావేశమై 112 గంటలు చర్చలు జరిపి 286 సంస్థల అభిప్రాయాలను సేకరించి పలు సవరణలు మార్పులతో ఆమోదించిందన్నారు.వక్ఫ్ బోర్డులోని ఆస్తుల ప్రయోజనాలను పొందే వారి జాబితాలో తొలిసారి పాస్మాండ ముస్లింలు,ముస్లిం మహిళలు,అనాథలకు లబ్ధి చేకూర్చే విధంగా రూపొందించబడిందన్నారు.భారతదేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఆర్టికల్ 370,త్రిబుల్ తలాక్ లాంటి చట్టాలను రద్దు చారిత్మాత్మకం ఉన్నారు.500 ఏళ్ల రామ మందిరం కళను సాకారం చేసి,%జూూూ% ను అమలు పరచడం యావత్ జాతికి గర్వకారణం అన్నారు. ఉమ్మడి పౌరస్మృతి,మదర్ సాలా నియంత్రణ,అందరికీ ఒకేలా జనాభా నియంత్రణ చట్టం,దేవాలయ - ప్రార్థన మందిరాల చట్టం రద్దు, రాజ్యాంగంలో అక్రమంగా జొప్పించిన పదాల తొలగింపు లాంటివి చేపట్టి పటిష్ట నవ భారతం నిర్మించాలని కోరారు.

# మల్లేపల్లి సంత ఎవరిది..?

**ఏలాంటి పేపర్ ప్రకటన ఇవ్వకుండా గుట్టుచప్పుడుగా టెండర్ నిర్వహించార..?**

**ఈసారైనా హైకోర్టు ఆదేశాలను పాటిస్తారా లేదా..?**

**ఇప్పటికైనా పంచాయతీ అధికారుల తీరు మారుతుందా..?**



**మల్లేపల్లి, ఏప్రిల్ 4, (ప్రజా జ్యోతి):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి గ్రామ పంచాయతీకి చెందిన పశువుల సంత , తెలంగాణ రాష్ట్రంలోనే అతిపెద్ద పశువుల వ్యాపార సంత ఇక్కడ నెలకు లక్షలలో వ్యాపార కొనుగోలు జరుగుతాయి. ఈ సంతకు 2015 సంవత్సరంలో వేలంపాట నిర్వహించారు. 2016 సంవత్సరం నుండి మార్చ్ 2025 ఇప్పటివరకు గత 9 సంవత్సరాలుగా వేలంపాట నిర్వహించకుండా ఎలాంటి టెండర్ లేకుండా అధికారుల అండ దండలతో అదే కాంట్రాక్టర్ కు నల్గొండ జిల్లా పంచాయతీ అధికారులు రెన్యువల్ చేయుచున్నారు. ఇదే నల్లగొండ జిల్లాలో ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెలలో అన్ని పశువుల సంతలకు వేలంపాట నిర్వహిస్తారు కానీ ఒక కొండమల్లేపల్లి సంతకు మాత్రం నిర్వహించరు. 26-03-2025 రోజున గౌరవ తెలంగాణ హైకోర్టు నుండి ఈ అక్రమసంతను రద్దు చేయమని గ్రామ ప్రజలందరి సమక్షంలో మళ్లీ టెండర్ నిర్వహించాల్సిందిగా ఆర్డర్ ఇచ్చినారు.కాని దాదాపు పదిరోజుల క్రితమే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా, పేపర్ ప్రకటన ఇవ్వకుండా టెండర్ నిర్వహించినట్టు సమాచారం.మరి ఈసారి అయినా హైకోర్టు మాటలు నిలబెట్టుకుంటారా లేదా హైకోర్టు మాటలు తిరస్కరించి అదే కాంట్రాక్టర్ కు సంతను అప్పగిస్తారా చుడాలి.

# యువ వికాసం దరఖాస్తుదారుల కోసం

## - మున్సిపాలిటీలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు



**మిర్యాలగూడ, ఏప్రిల్ 04,( ప్రజాజ్యోతి ):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం- 2025 మార్చి 15న ప్రారంభించారనీ పథకం కొరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఇబిసి, ఇడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన యువతీ యువకులు ఈ నెల 14లోపు దరఖాస్తు చేసుకోవాలనిమిర్యాలగూడ మునిసిపల్ కమిషనర్ ఎండి.యూసుఫ్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పథకంకు దరఖాస్తు చేసుకునే వారికోసం హెల్ప్ డెస్క్ ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సంవత్సరానికి 1.50 లక్షల లోపుఆదాయమున్నవారు దరఖాస్తుచేసుకోవచ్చన్నారు. రేషన్ కార్డున్నవారు ఆదాయ సర్టిఫికెట్ సమర్పించవలసిన అవసరం లేదన్నారు. రేషన్ కార్డు లేని వారు మాత్రం ఆదాయం సర్టిఫికెట్సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు వ్యవసాయేతర పథకాలకు 21 సంవత్సరం నుండి 55 సంవత్సరాల లోపు వయస్సు ఉండాలని, వ్యవసాయ సంబంధిత పథకములకు 21 సంవత్సరం నుండి 60 సంవత్సరాల వయస్సు ఉండవలెనన్నారు.పిరూ. 50 వేల లోపు రుణం 100 శాతం రాయితీ,రూ. 1 లక్ష లోపు రుణం - 90 శాతం రాయితీ 10శాతం బ్యాంకు రుణం. రూ.1 లక్ష నుండి 2 లక్షల లోపు రుణం 80 శాతం రాయితీ, 20శాతం బ్యాంకు రుణం,రూ.2 లక్షల నుండి 4 లక్షలపి రుణం, 70 శాతం రాయితీ 30శాతం బ్యాంకు రుణందరఖాస్తు ఓబిఎంఎంఎస్ (ఆన్లైన్ బెనిఫిసరీ అండ్ మానిటరింగ్ సిస్టం)వెబ్ పోర్టల్ ద్వారా చేసుకోవచ్చన్నారు. ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్నదరఖాస్తుదారులు ఆన్లైన్ దరఖాస్తును డాక్యుమెంట్లతో మున్సిపల్కార్యాలయంలో ప్రజాపాలనపి హెల్ప్ డెస్క్, సేవా కేంద్రంలోసమర్పించాలన్నా రు. కొత్తగా దరఖాస్తు చేయదలుచు కున్న వారు మున్సిపల్ కార్యాలయంలోని ప్రజా పాలన సేవ కేంద్రంలో డాక్యుమెంట్లు తెచ్చుకుని దరఖాస్తు చేసుకోవచ్చ న్నారు.ఆన్లైన్లో దరఖా స్తులు సమర్పించుటకు ఈ నెల 14వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.దరఖాస్తు చేసుకునేందుకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయం సర్టిఫికేట్, రాష్ట్రం ఏర్పడిన తర్వాత జారీ చేసిన కులం సర్టిఫి కేట్, ట్రాన్స్పోర్టేషన్ కొరకు పర్మినెంట్ డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కొరకు పట్టాదార్ పాస్ పుస్తకం, వికలాంగుల కొరకు సదరన్ సర్టిఫికెట్, పాస్పోర్టు సైజు ఫోటోలు, డాక్యుమెంట్లు సమర్పిం చాలని కోరారు. కార్యక్ర మంలో డిఇఇ వెంకన్న, మెప్మా టీఎంసి పి. బక్కయ్య ఉన్నారు.

# నాడు కట్టమన్నారు...
# నేడు నిధులు లేవంటున్నారు...!

**హుజూర్ నగర్ ఏప్రిల్ 04 (ప్రజా జ్యోతి)**
నాడు అధికారులు పశువుల కొట్టం కట్టమన్నారు నేడు అదే అధికారులు నిధులు లేవంటూ రైతును ఆవేదనకు గురిచేసిన ఘటన శ్రీనివాసపురం గ్రామంలో చోటుచేసుకుందివివరాల్లోకెళ్తే శుక్రవారం మండల పరిధిలోని ఎంపీడీవో కార్యాలయం ముందు శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పోతబత్తిని కాంతారావు అనే రైతు నిరసన వ్యక్తం చేసి మాట్లాడా డు తాను 2022 సంవత్సరంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ప్రభుత్వ అధికారుల లెక్కల ప్రకారం పశువుల కొట్టం నిర్మించుకున్నాడు. నిర్మించిన అనంతరం తనకు రావలసిన బిల్లు కోసం మూడు సంవత్సరాలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏపీఓ శైలజ హుజూర్ నగర్ ఇంచార్జీ ఎంపీడీవో



లావణ్య నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయాడు.వెంటనే పై అధికారులు సంబధిత అధికారులపై చర్యలు తీసుకోనీ తనకు న్యాయం చేయాలని కోరారు.

**ఎంపీడీవో లావణ్య వివరణ**

2022 సంవత్సరంలో పోతబత్తిని కాంతారావు శ్రీనివాసపురంలో పశువుల కొట్టం నిర్మించుకొని ఉన్నారు. తనకి పేమెంట్ చేసే సందర్భం లో సాఫ్ట్వేర్రాగస్ నుండి ఎన్ ఐ సి కి చేంజ్ కావడం వలన ఈ బిల్లు మంజూరు కాలేదు ఈ విషయము పై అధికారులకు సమాచారం అందించి వారి సూచనలను పాటిస్తాము.



## నారాయణ కిడ్స్ స్కూల్ గ్రాడ్యుయేషన్





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):**నారాయణ కిడ్స్ స్కూల్ నందు ప్రిప్రైమరి మరియు ప్రైమరీ పూర్తి చేసుకున్న విద్యార్దులకు శుక్రవారం సాయంత్రం స్కూల్ నందు గ్రాడ్యుయేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డిజిఎమ్ దొంతిరెడ్డి వెంకటరమణ రెడ్డి మరియు ఎజిఎమ్ గుత్తికొండ రమేష్ రెడ్డి లు ముఖ్య అతిధులుగా పాల్గొని విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ నారాయణ కిడ్స్ సూపర్ స్కూల్ నందు చిన్నారులకు తమ మదర్ టీచర్లు, వైస్ ప్రిన్సిపాల్,డీన్ పర్యవేక్షణలో ప్రతి చిన్నారిపై ప్రత్యేక శ్రద్ద తీసుకుని విద్యార్దులకు ఇ చాంప్స్, ఇ కిడ్స్ నారాయణ కరికులం అందిస్తున్నామని అన్నారు. విద్యార్దులకు విద్యతో పాటు విలువలు కూడ నేర్పిస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే నారాయణ స్కూల్ మోటో అని అన్నారు. అటెండన్స్, అకాడమిక్, ఎచివ్ మెంట్స్ మూడింటికి తమ స్కూల్ లో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిప్రైమరి మరియు ప్రైమరీ విద్యార్దులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ లను డిసిఎమ్,ఎజిఎమ్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ లు సింధు,ప్రమీల,ప్రిన్సిపాల్ పుష్పలత,వైస్ ప్రిన్సిపాల్ వైష్ణవి, కల్పన, గీత,డీన్ నాగరాజు,సుమన్ లు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్పందన డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్

**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):**విద్యార్థులు తాము అనుకున్న ఉన్నత లక్ష్యాలను సాధించే వరకు విశ్రమించవద్దని జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ తీకుళ్ల శ్రీనివాసరెడ్డి,ప్రిన్సిపాల్ బాల్తు సైదారావు అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని జీవివి ఫంక్షన్ హాల్ లో స్పందన డిగ్రీ కళాశాల ఫైనలియర్ స్టూడెంట్స్ కు వీడ్కోలు పలుకుతూ ఫేర్ వెల్ డే సెలబ్రేషన్స్ ను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదువుతూ తల్లిదండ్రులకు,గురువులకు,కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.విద్యార్థులు అనుకున్న లక్ష్యాలను సాధించేలా ప్రణాళికలను రూపొందించుకొని ముందుకు సాగాలనారు.తమ కళాశాలలో చదివిన విద్యార్థులు వివిధ రంగాలలో ఉన్నత స్థానంలో ఉన్నారని అన్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ వేడుకలలో కళాశాల డైరెక్టర్లు పులి అచ్యుతరామ శర్మ,టీ.వేణుగోపాల్,శ్రీనివాసరెడ్డి,నాగిరెడ్డి,అధ్యాపకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ల

## నిడమనూరు నూతన ఎస్ఐగా ఉప్పు సురేష్ బాధ్యత స్వీకరణ



**నిడమనూరు, ఏప్రిల్ 04 (ప్రజాజ్యోతి):**
నిడమనూరు మండల నూతన ఎస్ఐగా ఉప్పు సురేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నేటి వరకు నిడమనూరులో ఎస్ఐగా బాధ్యతలు నిర్వహించిన గోపాల్ రావు ను నల్లగొండ ఎస్పీ సిసిఎస్ కు బదిలీ అయ్యారు.నకిరేకల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ 2గా విధులు నిర్వహిస్తున్న సురేష్ ను నిడమనూరు పోలీస్ స్టేషన్ కు బదిలీ చేశారు. ఈసందర్భంగా నూతన ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రజలందరి సహకారంతో కృషి చేస్తామని అన్నారు.అనంతరం పలువురు నూతన ఎస్ఐ ఉప్పుల సురేష్ కు పోలీస్ సిబ్బంది స్వాగతం పలువురు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలి

**దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టం**

**నిరుపేదలందరికి పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం**

**రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి**




**నల్గొండ ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):** దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికి పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం ప్రవేశపెట్టామని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.దేశ చరిత్రలోనే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రాత్మక ఘట్టంగా నిలిచి పోతుందని ఆయన చెప్పారు.అటువంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో ప్రజలను, ప్రజాప్రతినిధులందరిని భాగస్వామ్యం చెయ్యాలని ఆయన అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతకుమారితో కలసి జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులతో హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ పథకంలో 80 శాతానికి పై చిలుకు బడుగుబలహీన, దళిత, గిరిజన, మైనార్టీ ప్రజలు లబ్ది పొందనున్నారని, సన్నబియ్యం పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుండి విస్తృతమైన ఆదరణ లభించడం ఆనందదాయకమన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో 99 శాతం మేర పూర్తి కాగా మరొకొన్ని జిల్లాల్లో పంపిణీని వేగవంతం చేస్తున్నారన్నారు. అదే సమయంలో అధికారులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, బియ్యం సరఫరాకు సరిపడా రవాణా వసతి కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతే కాక సన్నబియ్యం లబ్ధిదారుల ఇండ్లలో లబ్ధిదారులతో కలసి ప్రజాప్రతినిధులు భోజనం చెయ్యాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మారుమూల ప్రాంతాల్లోకీ తీసుకు పోవడంలో అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని అన్నారు. అదే సమయంలో సన్న బియ్యం పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా చూడాలని ఆదేశించారు. అవకతవకలకు పాల్పడ్డట్లు తెలిస్తే ఉపేక్షించేది లేదని, చర్యలు కఠినంగా ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు. సంవత్సరానికి 13, 000 వేల కోట్ల వ్యయంతో 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పేదప్రజలందరికీ అందిస్తున్నామన్నారు. అంతే గాకుండా అర్హులైన నిరుపేదలందరికి త్వరలోనే తెల్ల రేషన్ కార్డుల మంజూరు ఉంటుందని ఆయన ప్రకటించారు. బి.పి.ఎల్ కుటుంబాలకు అందించే తెల్ల రేషన్ కార్డులు త్రివర్ణములో ఏ.పి.ఎల్ కుటుంబాలకు అందించే కార్డులు గ్రీన్ కలర్ లో రూపొందించబడుతున్నాయన్నారు.తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయ్యే నాటికి 89.73 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉండగా 2. 81 లక్షల మంది లబ్ధిదారులు నమోదు అయ్యి ఉన్నారని ఆయన గుర్తుచేశారు.గడిచిన పదేళ్ళ పాలనలో కేవలం 49,479 కార్డులు మాత్రమే మంజూరు చేశారని ఆయన అన్నారు. పైగా కొత్తగా సభ్యులను నమోదు చేసే ప్రక్రియను నిర్లక్ష్యం చేయడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆయన విమర్శించారు. ఈ నేపథ్యంలో కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయం మేరకు 30 లక్షల కొత్త కార్డుల మంజూరు ఉంటుందని తద్వారా కోటి పది లక్షల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం అందిస్తామని ఆయన తెలిపారు. ఈ వీడియో కాన్ఫిడెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అదనపు కలెక్టర్ జె శ్రీనివాస్ జిల్లా పౌరసరఫరాల ఇన్చార్జి కర్రీ హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# జయ స్కూల్ నందు ఘనంగా కిండర్ గార్టెన్ కన్వకేషన్ ప్రోగ్రామ్

**పిల్లలకు కుటుంబ ప్రేమానురాగాలు అందించాలి**





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 04(ప్రజాజ్యోతి):** తల్లిదండ్రులు ప్రతిరోజూ కొంత సమయం పిల్లలతో గడపాలని, వారితో ఆప్యాయంగా మాట్లాడాలని, పిల్లలు ప్రతి విషయం తల్లిదండ్రులకు చెప్పే స్వేచ్ఛను పిల్లలకు కల్పిస్తే తల్లిదండ్రులతో పిల్లలకు విడదీయరాని అనుబంధం ఏర్పడుతుందని జయ స్కూల్ కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం సాయంత్రం జయ స్కూల్ నెహ్రూ నగర్ కిండర్ గార్టెన్ కన్వకేషన్ ప్రోగ్రామ్ స్కూల్ విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జయ స్కూల్ డైరెక్టర్ లు జెల్లా పద్మ, బింగి జ్యోతి లు మాట్లాడుతూ విద్యార్థులు వైఫల్యం చెందినప్పుడు కుంగిపోవద్దని, కిందపడిన ప్రతిసారి పైకిలేచి విజయం సాధిండానికి ప్రయత్నం చేయాలని అన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, వ్యక్తి నిర్మాణం జయ స్కూల్ నందు నేర్పిస్తామని అన్నారు. మన ఇతిహాసాలు, పురాణాలు విద్యార్థులు చిన్నతనంలో నేర్చుకోవడం వలన వారు ఉత్తమ పౌరులు గా తీర్చిదిద్దబడతారని అన్నారు. విద్యార్థులను తల్లిదండ్రులు తాతయ్య, అమ్మమ్మ ఇంటికి తీసుకుని వెళ్లి వారితో కలిసి మాట్లాడడం నేర్పిస్తే కుటుంబ సంబంధాలు, ప్రేమానురాగాలు వెల్లివిరిస్తాయని అన్నారు. విద్యార్థులలో దాగివున్న ప్రతిభను గుర్తించాలని వారికి పెయింటింగ్, మ్యూజిక్ వంటి ఆర్ట్ నేర్పించాలని అన్నారు. జయ స్కూల్ గత 13 సంవత్సరాల నుండి అనేకమంది విద్యార్థులను డాక్టర్ లుగా ఇంజనీర్లు గా తీర్చిదిద్దిందని, అటువంటి వారిని మీ పిల్లలకు రోల్ మోడల్ గా చూపిస్తే వారు స్ఫూర్తి ని పొంది చదువులో రాణిస్తారని అన్నారు. 175 మంది విద్యార్థులతో నెహ్రూ నగర్ లో 2012 లో ప్రారంభం అయిన జయ స్కూల్ తెలంగాణ రాష్ట్రములో అనేక అద్భుతమైన విజయాలను సాధించిందని అన్నారు. సూర్యాపేట జిల్లా తో పాటు నల్గొండ జిల్లా లో జయ స్కూల్ ను విస్తరిస్తామని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్ లను డైరెక్టర్ లు అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు జాతీయ సమైక్యతను, మన పండుగలు, గ్రామ దేవతలను తెలియజేసే విధంగా చేసిన నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# మాట నిలుపుకున్న సర్కార్

**- యాదాద్రి నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత**

**- ఆనందంతో భావోద్వేగానికి గురైన ఎమ్మెల్యే బిఎల్ఆర్**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 04,( ప్రజాజ్యోతి ):** ప్రభుత్వం జెన్కో అధికారులు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న నిర్వాసితులకు ఉద్యోగ నియామక పత్రాలు శుక్రవారం అందజేశారు. శుక్రవారం హైదరాబాదులోని ప్రగతి భవన్లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,జెన్కో సి ఎం డి, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ )ల ఆధ్వర్యంలో దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణంలో ఇళ్లు కోల్పోయిన ఆర్ అండ్ ఆర్ బాధితులకు 112 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ నాకు తోడుగా ఉండి నన్ను గెలిపించుకున్న మా గిరిజన సోదరులకు , నేను గెలిస్తే వారికి న్యాయం జరుగుతుంది అని నన్ను నమ్మిన బాధితులకు నేడు ఉద్యోగ నియామక పత్రాలు అందజేయడం చాలా గర్వంగా ఉందన్నా రు. మాట నిలుపుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూభావోద్వేగానికి గురయ్యారు.గత కొన్ని నెలలుగా ఈ కార్యక్రమం కోసం నిత్యం కృషి చేశామని వెంటనే స్పందించి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇంత తక్కువ సమయంలో బాధితులకు న్యాయం చేస్తున్నందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.అలాగే మిగిలిన ల్యాండ్ లూజర్స్ కి కూడా త్వరలోనే ఉద్యోగ నియామకాలుకల్పించాలని,ఫారెస్ట్ భూములు, ప్రభుత్వ భూములు కోల్పోయిన బాధితులకు ఉద్యోగాలు లేక సి ఎల్



గా తీసుకోవాలని కోరారు.దామరచర్ల మండలంలో అత్యధికంగా గిరిజనులు ఉన్నారని,వారికి కోసం ప్రభుత్వం నుంచి ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోమిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



